TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 291 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ ఆదివారం.17.05.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## మోడీ సర్కార్ పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కేంద్రంలోని మోడీ సర్కార్ పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. కేంద్ర ప్రభుత్వ అసమర్థ పాలన, అనాలోచిత విధానాల వల్ల దేశ ఆర్థిక వ్యవస్థ కుదేలైందని ఆరోపించారు. ముఖ్యంగా, కేంద్రం తీసుకున్న పెట్రోల్, డీజిల్ ధరల పెంపు నిర్ణయం ఏ మాత్రం సమర్థనీయం కాదని, ఇది అనేక రంగాలపై ప్రతికూల ప్రభావం చూపుతుందని ఫైర్ అయ్యారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన 10 రోజుల్లోనే ధరలు పెంచడం ప్రజల నమ్మకాన్ని వంచించడమేనని విమర్శించారు. పెంచిన ధరలను తక్షణమే తగ్గించాలని జవీ రేవంత్ డిమాండ్ చేశారు.

## రేవంత్‌రెడ్డి.. ఆర్ఎస్ఎస్ సీఎం..



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కాంగ్రెస్ సీఎం కాదని, ఆయన ఆర్.ఎస్.ఎస్. సీఎం అని టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఘాటుగా వ్యాఖ్యానించారు. శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన వే టు న్యూస్ కాంక్లేవ్ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత, కుటుంబ, పార్టీకి సంబంధించిన పలు అంశాలపై కవిత తన అభిప్రాయాలను వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న కేసీఆర్ తో తమకు సమస్య లేదన్నారు. కానీ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ ఎస్ అధినేతగా ఉన్న ప్రస్తుత కేసీఆర్‌తోనే అసలైన సమస్యలు ఎదురయ్యాయని వ్యాఖ్యానించారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ అంశంలో తన అమ్మతోపాటు కుటుంబం నుంచి కూడా సరైన సపోర్ట్ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను అంతర్గతంగా చెప్పిన అభిప్రాయాలను బయటపెట్టి బలవంతంగా బయటకు వెళ్లేలా చేశారని వాపోయారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా సరే.. తెలంగాణ రక్షణ సేనదే అధికారమని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు మర్చిపోలేనంత మంచి చేయాలన్నదే తన లక్ష్యమని, అలా చరిత్రలో తన పేరు నిలిచిపోవాలని ఆమె ఆకాంక్షించారు. చేదు అనుభవాలు, కఠిన పరిస్థితులతో తనలో మార్పు వచ్చిందని వివరించారు. దేశంలో ప్రాంతీయ పార్టీలు లేకుండా చేసేందుకు బీజేపీ కుట్రలు పన్నుతోందని విమర్శించారు.

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడి మీద వచ్చిన ఆరోపణలకు సంబంధించి సీఎం రేవంత్ రెడ్డి ఎలా వ్యవహరిస్తున్నారనే విషయాన్ని తెలంగాణ మహిళలు గమనిస్తున్నారని కవిత ఈ సందర్భంగా విమర్శించారు. నాన్ బెయిలబుల్ సెక్షన్లు ఉన్న కేసుల్లో కూడా అరెస్ట్ చేయకుండా బండి సంజయ్ కు రేవంత్ రెడ్డి మేలు చేసి పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ లో ఇప్పటిదాక బండి సంజయ్ బలమైన నాయకుడిగా ఉన్నారు.. కానీ తన కుమారుడి మీద వచ్చిన ఆరోపణలతో ఒక్కసారిగా ఆయన పరిస్థితి ఎలా మారిందో చూడాలని ఎద్దేవా చేశారు. ఎన్నికల సమయంలో హామీలను అమలు చేయని కాంగ్రెస్.. రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని విమర్శించారు. అవసరమైనప్పుడు కచ్చితంగా రాష్ట్ర మహిళలు ఆ పార్టీకి బుద్ధిచెబుతారని హెచ్చరించారు. తమిళనాడులో విజయ్ గెలిచినట్టు తెలంగాణలో రానున్న ఎన్నికల్లో తాము కూడా గెలుస్తామని కవిత ధీమా వ్యక్తం చేశారు.

## పేదలకు అధునాతన వైద్యమందించడమే కేసీఆర్ లక్ష్యం




జూబ్లీహిల్స్/అమీర్‌పేట్ :అమృత్ తెలంగాణ: పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఉచితంగా అధునాతన వైద్యం అందించాలనే సంకల్పంతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని సనత్‌నగర్ ఈఎస్ఐ ఆస్పత్రి ఎదురుగా నిర్మాణం పూర్తి చేసుకున్న వెయ్యి పడకల టిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని శుక్రవారం ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. చెస్ట్ ఆస్పత్రి పరిధిలోని 53 ఎకరాల స్థలంలో అధునాతన వైద్య సదుపా యాలతో ఆస్పత్రి నిర్మాణానికి కేసీఆర్ పునాదులు వేసారని గుర్తు చేశారు. ప్రస్తుతం 22 ఎకరాల్లో ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేసినట్టు చెప్పారు. రూ. 1200 కోట్లతో నిర్మించిన ఈ ఆస్పత్రిలో వెయ్యి పడకలు, మూడు బ్లాకులు, 300 ఐసీయూ బెడ్లు, రోగుల సహాయకుల కోసం 200 పడకల ధర్మశాల ఏర్పాటు చేసినట్టు వివరించారు. అదనంగా 16 ఆప రేషన్ థియేటర్లు, ఎంఆర్ఐ యంత్రాలు, రేడియా లజీ, క్యాథ్‌ల్యాబ్ బ్లాకులు ఏర్పాటు చేశారని తెలి పారు. డబ్బులు చెల్లించి వైద్యం పొందే వారి కోసం 30 ప్రత్యేక సూట్స్ నిర్మించారని, వెయ్యి కార్లు నిలిపే పార్కింగ్ సదుపాయం కూడా కల్పించినట్టు చెప్పారు. కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే ఉద్దేశం తోనే కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణాన్ని పూర్తి చేయడం లో నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. ఇప్పటికైనా పనులు పూర్తవడం సంతోషకరమన్నారు. ఆస్పత్రిలో ఇంకా కొన్ని చిన్న సమస్యలు ఉన్నాయని వైద్యులు తెలిపారని, వాటిని కూడా త్వరగా పూర్తి చేసి వైద్య సేవలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి జిల్లాలోనూ మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేశామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 350 బస్తీ దవాఖానాలు ప్రారంభించామని, హైదరాబాద్‌లో ఇలాంటి నాలుగు టిమ్స్ ఆస్పత్రులు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## బండి భగీరథ్ సరెండర్




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: బండి భగీరథ్ పోలీసుల ఎదుట లొంగిపోయారు. బాలికను లైంగికంగా వేధించిన కేసులో భగీరథ్ నిందితుడిగా ఉన్నారు. అయితే పోక్సో కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బండి భగీరథ్ కోసం పోలీసులు ఇప్పటికే వెతుకున్నారు. నాలుగు బృందాలు ఏర్పాటు చేసి ముమ్మర గాలింపు చేపడుతుండగా, భగీరథ్ పోలీసుల ముందు లొంగిపోయినట్లు తెలుస్తోంది. కేసు నమోదైన తర్వాత పోలీసులు కరీంనగర్, ఢిల్లీ, హైదరాబాద్‌లో బండి భగీరథ్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మరోవైపు బండి భగీరథ్‌పై లుకౌట్ నోటీసులు కూడా జారీ అయ్యాయి. అంతేకాకుండా ఈ క్రమంలో బంజారాహిల్స్‌లోని బండి సంజయ్ ఇంట్లోనూ తనిఖీలు నిర్వహించారు. భగీరథ్‌తో నిరంతరం టచ్‌లో ఉన్నవారి వివరాలను సేకరించారు. అయితే తాజాగా న్యాయవాదుల సమక్షంలో భగీరథ్ లొంగిపోయారు.

## తమిళనాడు మంత్రివర్గంలో శాఖల కేటాయింపు



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తమిళనాడులో నూతన మంత్రివర్గంలోని మంత్రుల శాఖలను సీఎం విజయ్ శనివారం అధికారికంగా ప్రకటించారు. రాష్ట్ర పాలనలో తనదైన ముద్ర వేసేలా పలువురు నేతలకు కీలక బాధ్యతలను అప్పగించారు. ముఖ్యమంత్రి విజయ్ అత్యంత కీలకమైన హోం శాఖతో పాటు ప్రత్యేక కార్యక్రమాల అమలు వంటి కీలక శాఖలను తన వద్దే ఉంచుకున్నారు. పార్టీలో, ప్రభుత్వంలో కీలక నేతగా ఉన్న ఎన్. ఆనంద్‌కు గ్రామీణాభివృద్ధి, జలవనరుల వంటి ముఖ్యమైన శాఖలను కేటాయించారు. కె.ఎ. సెంగోట్టయ్యన్ కు ఆర్థిక శాఖ, ఆదవ్ అర్జునకి ప్రజా పనుల శాఖ (భవనాలు, రహదారులు, చిన్న ఓడరేవులు), క్రీడాభివృద్ధి శాఖలు, కె.జి. అరుణ్ రాజ్ కి ఆరోగ్య, వైద్య విద్య, కుటుంబ సంక్షేమ శాఖలు, ఎస్. కీర్తనకి పరిశ్రమల శాఖను కేటాయించారు. ఈ నూతన మంత్రివర్గం రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తుందని సిఎం విజయ్ పేర్కొన్నారు.

## 'డార్లింగ్.. నీ కోసం పేపర్ లీక్ చేస్తా'.. ప్రొఫెసర్ అరెస్ట్



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ:లక్నో యూనివర్సిటీలో పనిచేస్తున్న ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ చేస్తానని ఆశచూపి, ఒక విద్యార్థిని నుంచి లైంగిక ప్రయోజనాలు కోరినట్లు ఆయనపై తీవ్ర ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనకు సంబంధించిన ఆడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ కావడంతో యూనివర్సిటీలో కలకలం రేగింది.

వివరాల్లోకి వెళితే, యూనివర్సిటీలోని జువాలజీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పరంజీత్ సింగ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన బీఎస్సీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థినితో ఫోన్‌లో అసభ్యంగా మాట్లాడినట్లు ఆరోపణలున్నాయి. "డార్లింగ్, నీ కోసం పరీక్ష పేపర్ ఏర్పాటు చేశాను. పరీక్షకు ముందే నా దగ్గరికి రా, ఇక్కడే నీకు ఇస్తాను" అని ఆయన చెప్పినట్లుగా ఆడియోలో రికార్డ్ అయింది. ఈ సంభాషణతో తీవ్ర మానసిక వేదనకు గురైన విద్యార్థిని, విషయాన్ని యూనివర్సిటీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లింది. దీంతో,

యూనివర్సిటీ పరీక్షల నియంత్రణాధికారి విద్యానంద్ త్రిపాఠి పోలీసులకు అధికారికంగా ఫిర్యాదు చేశారు. హసన్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు, ప్రొఫెసర్‌ను అరెస్ట్ చేసి విచారిస్తున్నారు. అయితే, ఈ ఆరోపణలన్నింటినీ ప్రొఫెసర్ పరంజీత్ సింగ్ ఖండించారు. యూనివర్సిటీలోని 'అంతర్గత రాజకీయాల' కారణంగా తనను ఉద్దేశపూర్వకంగా ఇరికిస్తున్నారని ఆయన ఆరోపించారు.

## నేడు అండమాన్ కు రుతుపవనాలు..!

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలుగు రాష్ట్రాల ప్రజలకు అలర్ట్. నేడు నైరుతి రుతుపవనాలు దక్షిణ బంగాళాఖాతం, అండమాన్-నికోబార్ దీవులకు చేరుకోవడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. మరో పది రోజుల్లో(ఈ నెల 26న) కేరళంను తాకే అవకాశం ఉందని అంచనా వేసింది. ఈ క్రమంలో కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఈ నెల 19 వరకు ఉరుములు, పిడుగులతోపాటు ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. మరోవైపు తెలంగాణలో ఈ నెల 18 వరకు వేడిగాలులు వీస్తాయని తెలిపింది.

# ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి: రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి







వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలో జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్న ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ (SIR) ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లాల ఎన్నికల అధికారులు, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎస్ఐఆర్ మ్యాపింగ్ పురోగతి, ఇంటింటి ఎస్ఐఆర్ ప్రక్రియలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆర్.ఎస్.చిత్రుతో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రత్యేక సమగ్ర ఓటరు సవరణ ప్రక్రియను జూన్ 24 నుంచి జులై 25 వరకు చేపట్టనున్నారన్నారని, ఈ సమయంలో బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి, ఎన్యూమరేషన్ ఫారాల ద్వారా వివరాలు సేకరిస్తారన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో త్వరితగతిన మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. జూన్ 15 నుంచి 22 వరకు ఈ ఎస్ఐఆర్ ఇంటింటి సర్వే ప్రక్రియ ప్రారంభానికి ప్రణాళికాబద్ధంగా సిద్ధంగా ఉండాలని, జూన్ 24న ప్రారంభమయ్యాక బిఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి, ఫారాలను పంపిణీ చేయాలన్నారు. ప్రజలకు తమ ప్రాంతంలోని బీఎల్ఓ ఎవరో తెలిసేలా, వారి పేరు, మొబైల్ నంబర్, పోలింగ్ కేంద్రం వివరాల గురించి చర్యలు తీసుకోవాలని, విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ముఖ్యంగా వీఐపీ, వీవీఐపీ ఓటర్ల పేర్ల మ్యాపింగ్‌కు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఫారం-6, 7, 8 ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, మరణించిన ఓటర్ల వివరాలను ధృవీకరించి, తొలగింపు ప్రక్రియ చేపట్టాలని, బదిలీ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను సక్రమంగా పరిశీలించి, రికార్డులను నవీకరించాలని తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయ సమావేశాలు నిర్వహిస్తూ, సమావేశాల మినిట్స్‌ను భద్రపరచాలని సూచించారు. ఎస్ఐఆర్ కార్యక్రమంపై బూత్ లెవల్ అధికారులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఒకే కుటుంబ సభ్యుల పేర్లు ఒకే పోలింగ్ స్టేషన్ పరిధిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రాజర్షిషా మాట్లాడుతూ.. జిల్లాలో ఎస్ఐఆర్ మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే రాజకీయ పార్టీలతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియ నిర్వహించాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవో జగదీశ్వర్ రావు, పట్టణ తహసీల్దార్ శ్రీనివాస్, ఎన్నికల సూపరింటెండెంట్ నలంద ప్రియా, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మావలలో శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి దంపతులు



పరమేశ్వరం కి పూజలు చేస్తున్న అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి దంపతులు దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ మావల మండలం:మావల గ్రామంలోని శివాలయంలో ప్రవీణ్ శర్మ ఆధ్వర్యంలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య అభిషేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి దంపతులు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివలింగానికి ప్రత్యేక అభిషేకం చేసి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ,సొంత గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉంది. గ్రామ ప్రజలంతా ఐక్యంగా ఉండి సంప్రదాయాలను కొనసాగించడం అభినందనీయం. పరమశివుని ఆశీస్సులతో ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.ఇకముందు జరుగబోయే కార్యక్రమాలకు కూడా ప్రతి ఇంటి నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలకేంద్రంలో ఘనంగా 'కళలు, హస్తకళల సాంస్కృతిక దినోత్సవం: ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ రాజర్షిషా



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ కలెక్టర్ రాజర్షిషా



పూలమాల వేస్తున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ దృశ్యం



హాజరైన విద్యార్థులు మరియు తల్లిదండ్రులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్: చదువుతో పాటు విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన పెంచుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. ప్రజాపాలన- ప్రగతిప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని బాలకేంద్రంలో కళలు, హస్తకళలు, సాంస్కృతిక కార్యక్రమాల దినోత్సవాన్నిఆయన ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను, విలక్షణమైన కళా నైపుణ్యాలను వెలికితీసేందుకు ఈ విద్యా వారోత్సవాలు ఒక అద్భుతమైన వేదిక అని కొనియాడారు. విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, లలిత కళలు, హస్తకళలు, సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. అలాగే జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. చదువుతో పాటు విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన పెంచుకోవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలను, వారు స్వయంగా తయారు చేసిన పలు ఆర్ట్ , క్రాఫ్ట్ వస్తువులను కలెక్టర్ ఎంతో ఆసక్తిగా తిలకించారు. తదుపరి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసపత్రాలను కలెక్టర్ అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఇంచార్జి జిల్లా విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఏఎంఓలు లక్ష్మణ్, అజయ్, మాస్టర్ మెట్టు రవి, దత్తు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రిసెప్షన్ వేడుకలో నూతన దంపతులను ఆశీర్వదించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించిన గౌతమ్ పవార్-హరిప్రియ వివాహ రిసెప్షన్ వేడుకలో ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన దంపతులను కలిసి ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలిపారు.దాంపత్య జీవితం ఆనందంగా, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా గూడ శ్రీకాంత్ రెడ్డి రెండవ సారి ఎన్నిక



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: మే 16 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా గూడ శ్రీకాంత్ రెడ్డి ని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తెలంగాణ రాష్ట్ర వెలపు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ జువ్వడి నర్సింగరావు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ జువ్వడి కృష్ణారావు, వరుసగా రెండవసారి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా ఎన్నుకొన్నారు, నన్ను ఏంపీక చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరునా నా హృదయపూర్వక కృతజ్ఞతలు, మీరు నాపై అవినాభావమైన నమ్మకాన్ని చూపించి, ఇబ్రహీంపట్నం మండల అధ్యక్ష పదవికి మరోసారి అవకాశం కల్పించి ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా నన్ను నియమించినందుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.. మీ ఆదరణే నా పనికి మార్గదర్శకం; మీ ఉన్నత సహకారం, సలహాలు నాకు మరింత బాధ్యతను, సేవ చేసే సంకల్పాన్ని పెంచాయి. ఇదే ఎలాంటి కార్యక్రమం అయినా, పార్టీ అభివృద్ధి, ప్రజలకు సమర్థ సేవ అందించడంలో, స్థానిక సమాజ న్యాయ ధర్మాన్ని పరిరక్షించడంలో మరియు మన పార్టీ సిద్ధాంతాలను అమలు చేయడంలో నేను నా పూర్తి సహాయ సహకరలతో పార్టీ ని ముందుకు వెల్తాను. ప్రత్యేకంగా నాయకులు మరియు కార్యకర్తలందరికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. మీ సహకారమే నేడు ఈ విజయానికి కారణం. ముందుకెళ్తూ మన పార్టీని మరింత బలోపేతం చేయడానికి, ప్రజల సంక్షేమం కోసం పనిచేయడానికి మన అందరి ఆలోచనలతో పార్టీని ముందుకి తీసుకెళదాం. మళ్ళీ ఒకసారి జువ్వాడి నర్సింగ్ రావు గారు, జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు... తెలిపిన గూడ శ్రీకాంత్ రెడ్డి

# ఆదిలాబాదు వ్యవసాయ మార్కెట్ యార్డ్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకస్మిక తనిఖీ: రైతులతో ముఖాముఖి, సమస్యల పరిష్కారానికి తక్షణ ఆదేశాలు జారీ



రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ పక్కన మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి



జొన్న సంచులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మరియు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రైతులకు ఇబ్బందుకు కలగకుండా, మార్కెట్ యార్డులో సమస్యల పరిష్కారానికి తక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శనివారం ఆదిలాబాదు వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన నేరుగా మాట్లాడి, కాంటా (తూకం) నిర్వహణ, పట్టీల జారీ, మార్కెట్‌లో మౌలిక వసతుల కల్పనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదులపై సానుకూలంగా స్పందిస్తూ, మార్కెట్‌లో నెలకొన్న రద్దీని, రైతులపై ఉన్న భారాన్ని తగ్గించడానికి ప్రస్తుతమున్న కాంటాలకు అదనంగా మరో ఐదు కాంటాలను (తూకం కేంద్రాలను) తక్షణమే పెంచాలని అధికారులను ఆదేశించారు. అలాగే, రైతులకు ఇబ్బంది కలగకుండా కజ్జర్ల, తలమడుగు గోదాములలో సైతం తగిన ఏర్పాట్లను పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. ముఖ్యంగా వృద్ధ రైతుల పట్ల అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించి, మొదటి ప్రాధాన్యత ఇచ్చి, కాంటా పూర్తి చేయాలన్నారు. దీనితో పాటు మార్కెట్ యార్డ్‌లో రైతులకు కనీస వసతుల కల్పనలో ఎలాంటి అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. ఎండ తీవ్రత దృష్ట్యా రైతులకు నీడ కోసం అవసరమైన చోట టెంట్లు (షామియానాలు) ఏర్పాటు చేయాలని, స్వచ్ఛమైన త్రాగునీటి సదుపాయం కల్పించాలని ఆదేశించారు. అలాగే, రాత్రి వేళల్లో రైతుల రక్షణ, వారి తెచ్చిన పంట దొంగతనాలకు గురికాకుండా ఉండేందుకు మార్కెట్ యార్డ్ పరిధిలో నైట్ సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. ప్రతి రోజు 20 వేల గన్ని సంచులు మార్కెట్ కు రావడం జరుగుతుందని, అధిక మొత్తం లో మార్కెట్ కు జొన్న పంటను తీసుకు రావడం జరుగుతుందని, రవాణా, హమాలీల కొరత సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అంతకుముందు రాంపూర్ రోడ్ లో గల చాణక్య జిన్నింగ్ మిల్ లో 90 వేల బస్తాల సామర్థ్యం గల గోదామును కలెక్టర్ పరిశీలించి, అధికారులకు సిబ్బందికి దిగుమతి ప్రక్రియలో వేగం పెంచలన్నారు. ఈ పరిశీలనలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్.చిత్రు, మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మార్కెటింగ్ అధికారి గజానన్, రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, ఇతర అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు వేగవంతం చేయండి: జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల అమృత్ తెలంగాణ మే 16: జిల్లాలో ఇప్పటివరకు 2.85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరిందని,

ఇందులో 1.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించామని, 14,544 మంది రైతుల ఖాతాల్లో రూ.260 కోట్లు జమ అయ్యాయని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.

రోజుకు 15 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 500కి పైగా లారీలతో మిల్లులకు తరలిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

# జొన్నల కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ : రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేపట్టాలని సిబ్బందికి ఆదేశించిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి



జొన్న యొక్క కేంద్రాలను రైతులతో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పక్కన గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి దృశ్యం



రైతులతో మాట్లాడుతున్న అదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ తలమడుగు న్యూస్ ఆదిలాబాద్ : కజ్జర్ల, తాంసి గ్రామాల్లో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాలను ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తూకం ప్రక్రియ, తేమ శాతం నమోదు, హమాలీ వ్యవస్థ తదితర అంశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన శ్రీకాంత్ రెడ్డి, జొన్నల విక్రయానికి వచ్చిన రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేసి రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని,వారి సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రభుత్వ కొనుగోలు విధానం పట్ల నమ్మకం పెంచే విధంగా పనిచేయాలని సూచించారు.ఈ తనిఖీలో కజ్జర్ల సర్పంచ్ నారాయణ రెడ్డి,మార్కెట్ యార్డ్ సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల అమృత్ తెలంగాణ మే 16: జగిత్యాల జిల్లా,

కోరుట్ల పట్టణ మరియు మండలంలోని లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ శనివారం 5,32,000/- రూపాయల విలువైన 38 సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించారు.కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని వినతి పత్రం



జగిత్యాల అమృత్ తెలంగాణ మే 16: మండలం నర్సింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములను కబ్జాల నుంచి రక్షించి, కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని బీజేపీ సీనియర్ నాయకులు అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. సర్వే నంబర్లు 437, 251లో అక్రమంగా ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకుని పేద విద్యార్థుల కోసం విశ్వవిద్యాలయం నిర్మించాలని కోరారు. ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహకారంతో పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సంఘటన జగిత్యాల జిల్లా, జగిత్యాల పరిధిలో జరిగింది.

# బాధ్యత మరువకుండా బతికపల్లి సమస్యలు తీరుస్తా

## ప్రత్యేక నిధుల ద్వారా రోడ్లు, డ్రైనేజీలు ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తా.. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్.





ధర్మపురి అమృత్ తెలంగాణ మే 16: నియోజకవర్గ ప్రజలు తనపై విశ్వాసం ఉంచి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు బాధ్యతగా పనిచేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికే పల్లి గ్రామంలో మంత్రి పర్యటించారు.

ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పెంట లక్ష్మీబాయి ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో మంత్రి పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గంలోని 149 గ్రామాల్లో బతికేపల్లి గ్రామానికి ఒక ప్రత్యేకత ఉందని మంత్రి తెలిపారు. సుమారు 7వేల ఓటర్లు ఉన్న బతికే పల్లి గ్రామం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా అభివృద్ధికి నోచుకోలేదని మంత్రి తెలిపారు. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన నియోజకవర్గ ఓటర్ల సమస్యలే పరిష్కారం ధ్యేయంగా ముందుకు సాగుతున్నానని మంత్రి తెలిపారు. బతికే పల్లి గ్రామంలో రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణంతో పాటు మహిళా సంఘాల భవన నిర్మాణం, కుల సంఘాల భవన నిర్మాణాలతో పాటు పల్లె దవాఖాన మరియు ఇతర మౌలిక వసతులు కల్పనకు తన వంతుగా సహకరిస్తానని మంత్రి వివరించారు. స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ ద్వారా నిధులు కేటాయించి బతికేపల్లి అభివృద్ధికి కృషి చేస్తానని మంత్రి ఈ సందర్భంగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

# అమావాస్య అన్నప్రసాదాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ మైలారం లింబాద్రి



మెట్పల్లి అమృత తెలంగాణ మే 16: ఈ రోజు అమావాస్య కారణంగా అన్నప్రసాదం ను ప్రారంభించిన మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి మరియు వైస్ చైర్మన్ ఓంకారి నవీన్ మరియు కౌన్సిలర్స్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# అమ్మ చారి ట్రబుల్ ట్రస్ట్ కు భర్తీపూర్ గ్రామానికి చెందిన మోహన్ యోగి, తన తండ్రి సొంతి సాయిరాం జ్ఞాపకార్థంగా బాడీ ఫ్రీజర్ డొనేషన్





మెట్పల్లి అమృత తెలంగాణ మే 16: జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అమావాస్య సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ కర్బల దేవస్థానం (బర్దిపూర్) ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండలం భర్తీపూర్ గ్రామానికి చెందిన మోహన్ యోగి గారి తండ్రి సొంతి సాయిరాం జ్ఞాపకార్థంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్‌కు శనివారం బాడీ ఫ్రీజర్‌ను వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, మోహన్ యోగిని శాలువాతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ట్రస్ట్ సభ్యుల సేవా భావాన్ని కొనియాడుతూ, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు మరింత కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నవీన్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కళలతో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది : జిల్లా కలెక్టర్ భవేశ మిశ్రా

## సోఫీనగర్ గురుకులంలో ఘనంగా విద్యా వారోత్సవాలు

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు







ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసిన జిల్లా కలెక్టర్

నిర్మల్ జిల్లా మే 16 అమృత్ తెలంగాణ సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పేర్కొన్నారు. శనివారం నిర్మల్ అర్బన్ మండలం సోఫీనగర్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన విద్యా వారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కళలు, హస్తకళలు, సాంస్కృతిక ప్రదర్శనలను కలెక్టర్ పరిశీలించి విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని అన్నారు. ప్రస్తుత కాలంలో విద్యతో పాటు కళలు, సాంస్కృతిక రంగాల్లో కూడా విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. సెల్‌ఫోన్లకు దూరంగా ఉంటూ కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న, తహసిల్దార్ రాజు, ఎంఈఓ పద్మ, పాఠశాల ప్రిన్సిపల్ డానియల్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఐటి శాఖమంత్రి శ్రీదర్ బాబుని కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

## చల్గల్ లో స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేత



జగిత్యాల అమృత్ తెలంగాణ మే 16: జగిత్యాల ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, కేంద్రీయ విద్యాలయం కోసం చల్గల్ లో స్థలం కేటాయించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల ప్రాంతానికి సంబంధించిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్, కేంద్రీయ విద్యాలయం స్థలం కేటాయింపు కొన్ని రోజులుగా వాయిదా పడడం తో నీటి పారుదల శాఖ మంత్రిని గతం లో కలిసి వినతి పత్రాన్ని అందజేయటం జరిగింది అదేవిదంగా స్థలం కేటాయించడానికి జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కూడా పూర్తిగా సహకారం అందిస్తున్నారు అని ఎమ్మెల్యే తెలిపారు.ఐటి శాఖ మంత్రివర్యులు శ్రీదర్ బాబునీ కార్యాలయం లో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం కోసం స్థలం కేటాయించాలని,చాలా రోజుల నుండి స్థలం కేటాయింపు వాయిదా పడడం జరుగుతుంది అని,స్థలం కేటాయించాలని వినతి పత్రాన్ని అందజేయగా స్పందించిన మంత్రి శ్రీదర్ బాబు ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తెలిపారు మరియు సంబంధిత ఉన్నత అధికారులకు స్థలం త్వరితగతిన స్థలం కేటాయించాలని అధికారులను ఆదేశించడం జరిగింది అని అన్నారు.

# 16,49,500/- సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలు సరైన పత్రాలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు దరఖాస్తు చేసుకోవాలి

## ప్రభుత్వం సహాయనిధి శాతాన్ని పెంచాలి

## సహాయనిధి కొరకు కింద తెలుపబడిన పత్రాలతో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సంప్రదించగలరు



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ శనివారం నెరడిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గంలోని ఆయా మండలాలకు చెందిన 81 మంది లబ్ధిదారులకు రూ. 16,49,500/- విలువ గల సహాయనిధి చెక్కులను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ...

ప్రభుత్వం సహాయనిధి అమలు శాతాన్ని పెంచాలని, రాష్ట్ర ప్రజల ఆరోగ్యం కన్నా ప్రభుత్వానికి ఎక్కువ ఏం ఉంటుందని అన్నారు.

నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నిరుపేదలు నెరడిగొండలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సరైన పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# జిల్లాలో రౌడీయిజాన్ని కనుమరుగు చేస్తాం : ప్రతివారం రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్ల పై తనిఖీలు

**పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**
**జిల్లా ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించడమే, నేర రహిత సమాజాన్ని నిర్మించడం లక్ష్యం.**
**ఎలాంటి నేరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు, బెదిరింపులకు, దందాలకు పాల్పడరాదు**
**పద్ధతి మార్చుకొని వారిపై పీడీ యాక్ట్ నమోదు చేస్తాం**
**జిల్లాలో ఇప్పటివరకు 6 గురిపై పిడి యాక్ట్ నమోదు.**
**ప్రవర్తన మార్చుకొని కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని సూచన.**
**రౌడీ షీటర్లు సస్పెక్ట్ షీటర్లతో ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు సమావేశం : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



హాజరైన ప్రజలు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు ప్రవర్తన మార్చుకోకపోతే అన్ని రకాలుగా అణచివేస్తామని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ హెచ్చరించారు. ఈరోజు ఉదయం స్థానిక ఏ ఆర్ హెడ్ క్వార్టర్స్ లో జిల్లా లోని రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లతో ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పాల్గొని వారికి సూచనలు చేయడం జరిగింది. రౌడీయిజం, గుండాయిజం ప్రజలను మోసం చేయడం, బెదిరించడం లాంటివి చేస్తే చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. సత్ప్రవర్తన కలిగిన వారికి రౌడీషీట్లు తొలగించి సరైన న్యాయం చేస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలను బెదిరించడం, డబ్బులు వసూలు చేయడం, రౌడీయిజం చేయడం లాంటివి మానుకోవాలని సూచించారు. రౌడీ షీటర్ల పై ఉన్న కేసుల వివరాలను ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తూ, నమోదైన కేసులను న్యాయస్థానాల నందు శిక్షలు పడేవిధంగా కృషి చేస్తూ బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు ప్రశాంత వాతావరణ కల్పించడానికి తన వంతు పూర్తిస్థాయిలో కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్లు ఉన్నా, మళ్ళీ తిరిగి గంజాయి దందా మట్కా దందా, రౌడీ ఇజం, హత్యలు, హత్యాయత్నాలు, నేరాలు, ప్రజలను బెదిరించడం, కోట్లాటలు, గొడవలు, దొంగతనాలు, ల్యాండ్ మాఫియా, భూములను ఆక్రమించడం, నకిలీ పత్రాలను సృష్టించడం లాంటివి తిరిగి మొదలుపెట్టిన వారిపై పిడి యాక్టర్ నమోదుకు సైతం వెనకాడ బోనని హెచ్చరించారు. అదేవిధంగా సోషల్ మీడియాలో కత్తులతో పోస్టులు పెట్టడం, రెచ్చగొట్టడం, రౌడీయిజాన్ని ప్రోత్సహిస్తూ ప్రజలను భయభ్రాంతులను గురి చేయడం, లాంటివి చేస్తే సహించేది లేదని తెలిపారు. నేరాలు లేని సమాజాన్ని తయారు చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. రాత్రి సమయాలలో అనవసరంగా బయటకు తిరగవద్దని సూచించారు. జిల్లాలో గత సంవత్సరం 1300 పైగా రౌడీ షీట్స్ సస్పెక్ట్ షీట్స్ నమోదు అయి ఉండగా వాటిలో సత్ప్రవర్తనగా ఉన్న 500 షీట్స్ తొలగించడం జరిగిందని, నూతనంగా 300 జత చేసి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ప్రతివారం పోలీసులు పిలిచినప్పుడు, ఇంటికి వచ్చినప్పుడు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, శిక్షణ ఐపీఎస్ రాహుల్ కాంత్, ఏఆర్ డీఎస్పీ కమతం ఇంద్రవర్ధన్, సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు, కే ఫణిధర్, కర్ర స్వామి, ఎస్సైలు విష్ణువర్ధన్, అశోక్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బోథ్ నియోజకవర్గంలో నూతన మండల అధ్యక్షుల నియామకం నిలిపివేత...

### ఎవరు తొందర పడవద్దు నాయకులకు, కార్యకర్తలకు పిలుపు ఉంచిన : ఆడే గజేందర్



ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ బోథ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుల నియామక ప్రక్రియను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ తెలిపారు నేడు ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన జూమ్ సమావేశంలో ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరేష్ జాదవ్ తో జరిగిన సమావేశంలో బోథ్ నియోజకవర్గంలోని తాజా రాజకీయ పరిస్థితులను ఆడే గజేందర్ వివరించారు ఈ సందర్భంగా స్పందించిన పీసీసీ అధ్యక్షులు బోథ్ నియోజకవర్గంలోని మండల అధ్యక్షుల నియామక ప్రక్రియను ప్రస్తుతం నిలిపివేస్తున్నామని స్పష్టం చేసినట్లు ఆడే గజేందర్ తెలిపారు తదుపరి పీసీసీ అధ్యక్షుల నిర్ణయం వెలువడే వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా తొందర పడవద్దని ఆయన కోరారు

## విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాలలో రాణించాలి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మే 16, 2026: విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విద్యా వారోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన కళలు, హస్త కళలు, సాంస్కృతిక దినోత్సవ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.యాదయ్య, అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విద్యా వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కోలాటం, తోలుబొమ్మలాట, బొమ్మల ప్రదర్శన, పేరిణి శివతాండవం, ఒగ్గు కథ, లంబాడి/ఆదివాసి నృత్యం, చిత్రలేఖనం, హస్తకళలు వంటి అంశాలలో విద్యార్థులు ఆసక్తి కలిగి ఉండాలని, కళలతో పాటు క్రీడా రంగంలో రాణించాలని తెలిపారు. వివిధ రంగాలలో నైపుణ్యత సాధించడం ద్వారా నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ అలవడతాయని, టీం వర్క్ పై అవగాహన కలుగుతుందని తెలిపారు. ఏ రంగంలో అయినా గెలుపు, ఓటములు ముఖ్యం కాదని ప్రయత్నించడం మొదటి విజయమని తెలిపారు. వేసవిలో విద్యార్థుల కొరకు ప్రత్యేక వేసవి శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, వివిధ అంశాలలో విద్యార్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హీరోయిన్ చెల్లి.. మళ్ళీ హీటెక్కించిందిగా.



నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. బాలీవుడ్ ముద్దుగుమ్మ ఐషా శర్మ తన గ్లామర్ డోస్‌తో మళ్లీ ట్రెండ్‌లోకి వచ్చేసింది. నేహా శర్మ చెల్లెలిగా సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఐషా, తన అందం, ఫిట్‌నెస్, ఫ్యాషన్ స్టైల్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. మోడలింగ్ రంగం నుంచి వచ్చిన ఆమె, తన గ్లామర్ లుక్‌తో సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. బాలీవుడ్‌లో 'సత్యమేవ జయతే' చిత్రంతో హీరోయిన్‌గా మారిన ఐషా,

## శివ కార్తికేయన్ ఈ రేంజ్ కు వస్తాడనుకోలేదు: రెజీనా



ఎస్ఎంఎస్(శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రెజీనా కస్సాండ్రా మొదటి సినిమాతో మంచి నటనతో అందరినీ ఆకట్టుకుంది ఎస్ఎంఎస్(శివ మనసులో శృతి) సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రెజీనా కస్సాండ్రా మొదటి సినిమాతో మంచి నటనతో అందరినీ ఆకట్టుకుంది. అమ్మడు తర్వాత తెలుగులో పలు సినిమాలు చేసినా అవేమీ తనకు స్టార్ డమ్ ను తెచ్చిపెట్టలేకపోయాయి. రెజీనా తెలుగులో ఆఖరిగా కనిపించిన సినిమా నేనే నా. ఆ సినిమా తర్వాత రెజీనా మరో తెలుగు సినిమాలో కనిపించింది లేదు. టాలీవుడ్ లో అవకాశాలు రాకపోవడంతో అమ్మడు కోలీవుడ్‌కు షిఫ్ట్ అయిపోయింది. అక్కడ వరుస అవకాశాలందుకుంటూ బిజీ హీరోయిన్ గా మారిపోయింది రెజీనా. ఇదిలా ఉంటే ప్రస్తుతం రెజీనా అజిత్ తో కలిసి విడాముయార్చిలో స్క్రీన్ షేర్ చేసుకుంది అజిత్ కుమార్, త్రిష హీరో హీరోయిన్లుగా నటించిన విడాముయార్చి సినిమాలో అర్జున్ కీలక పాత్ర పోషించారు. అర్జున్‌కు జోడీగా రెజీనా కనిపించనున్నట్టు తెలుస్తోంది. మాగిజ్ తిరుమేని దర్శకత్వంలో తెరకెక్కిన విడాముయార్చి ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకు రానుండగా ఆ చిత్ర ప్రమోషన్స్ లో రెజీనా చాలా చురుగ్గా పాల్గొంటుంది. ఈ నేపథ్యంలో రెజీనా తాజాగా ఓ ఇంటర్వ్యూలో కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. శివ కార్తికేయన్ ఇంత పెద్ద హీరో అవుతాడని తాను అసలు అనుకోలేదని, తాను, శివ కలిసి కేడి బిల్లా కిల్లాడీ రంగా సినిమా చేసినట్టు, ఆ సినిమా రిలీజై 12 ఏళ్లవుతుందని రెజీనా ఈ సందర్భంగా చెప్పుకొచ్చింది. శివ కార్తికేయన్ ఆ సినిమా టైమ్ లో ఎలా ఉన్నారో ఇప్పటికీ అలానే ఉన్నారని, ఆయనలో ఎలాంటి మార్పు లేదని, అలాంటప్పుడు ఆయన ఈ స్థాయి హీరో ఎలా అయ్యాడనేది తనకు ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని, సినీ ఇండస్ట్రీలో అదంతా చాలా కష్టమని ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చిన శివ కార్తికేయన్ మనిషిగా మాత్రం ఏం మారలేదని ఆయన చాలా గొప్పోడని రెజీనా ఈ సందర్భంగా తెలిపింది.

## డాగ్స్‌తో బోల్డ్ నటి స్నేహం



సందీప్ కిషన్ జోరు చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. చిత్రంలో నటించింది ప్రియా బెనర్జీ. ఈ చిత్రంలో రాశీ ఖన్నా నటనతో పాటు ప్రియా బెనర్జీ వేడెక్కించే గ్లామర్ షో ఆకట్టుకుంటుంది. బోల్డ్ అండ్ డస్కీ బ్యూటీగా పేరున్న ప్రియా బెనర్జీ 2013లో చిత్రంతో టాలీవుడ్ కి పరిచయమైంది. అడవి శేష్ నటించి స్వయంగా దర్శకత్వం వహించిన చిత్రమిది. కృష్ణ విజయ్, నారా రోహిత్ ప్రధాన పాత్రలు పోషించిన చిత్రంలోను ప్రియా బెనర్జీ నటించింది. ప్రియా అందచందాలు, గ్లామర్ డోస్ యూత్‌కి నచ్చినా, ఆ తర్వాత రేర్ గా ఛాన్సులొచ్చాయి. పలు తమిళ హిందీ చిత్రాల్లోను ప్రియా నటించింది. ప్రియా సోషల్ మీడియా ఫోటోలు అంతర్జాలంలో వైరల్ గా మారుతున్నాయి. ఈ బ్యూటీ డాగ్స్ తో స్నేహంగా ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని ఫోటోలు వీడియోలను ఇన్‌స్టాలో షేర్ చేయగా, అవి వైరల్ గా మారుతున్నాయి. టీజర్ ఎలా ఉందంటే? ప్రేమికుల రోజున పెళ్లి: తాజా సమాచారం మేరకు బ్యూటీ ప్రియా బెనర్జీ పెళ్లి కబురు అందింది. ప్రముఖ నటుడు ప్రతిక్ పాటిల్ బబ్బర్ – ప్రియా బెనర్జీ కొంతకాలంగా డేటింగ్ చేస్తున్నారు. ఫిబ్రవరి 14న ప్రేమికుల దినోత్సవం రోజున వివాహం చేసుకోనున్నారు. ఈ పెళ్లికి ఇరు కుటుంబ సభ్యులు, కొద్ది మంది బంధుమిత్రులు మాత్రమే హాజరవుతారు. ఈ వేడుక ముంబై– బాంద్రాలోని ప్రతీక్ ఇంట్లో జరుగుతుందని భావిస్తున్నారు. ప్రతిక్ బబ్బర్ – ప్రియా బెనర్జీ నవంబర్ 2023లో నిశ్చితార్థం చేసుకున్నారు. గత సంవత్సరం ప్రేమికులు బాంబే టైమ్స్ నిర్వహించిన వాలెంటైన్స్ స్పెషల్ ఇంటర్వ్యూలో కనిపించారు. ప్రియాతో ప్రతీక్ తొలి చూపులోనే ప్రేమలో పడిపోయానని ఇంటర్వ్యూలో చెప్పాడు.






నభానటేష్ హాట్ ఇన్ పింక్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com